






# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మెదక్
సంగారెడ్డి
సిద్దిపేట

మంగళవారం 14 అక్టోబర్ 2025


# సర్పంచ్ అదృష్టం ఎవరిదీ?

## పారిశ్రామిక వాడ కలిగిన ఏకైక గ్రామం
## కోట్ల ఆదాయంతో రాజకీయ హాట్‌స్పాట్‌గా మల్లేపల్లి

**కొండాపూర్ మేజర్ న్యూస్**

కొండాపూర్ మండల పరిధిలో ఉన్న మల్లేపల్లి గ్రామం పేరు ఇప్పుడు మరోసారి రాజకీయ చర్చల్లో మార్మోగుతోంది. సుమారు 1800 పైచిలుకు ఓట్లు కలిగిన ఈ గ్రామం పారిశ్రామిక వాడ కలిగిన ఏకైక గ్రామంగా గుర్తింపు పొందింది. గ్రామ శివారులో నాలుగు మద్యం పరిశ్రమలు, పది చిన్న తరహా పరిశ్రమలు ఉండగా, దాదాపు 1500 మంది వరకు స్థానికులకు నేరుగా ఉపాధి లభిస్తోంది. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న పరిశ్రమలు . మల్లేపల్లి పంచాయతీ మండలంలో



మిగతా 2 లో..

# మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

## విధుల్లో నిర్లక్ష్యం పట్ల హెచ్. ఎం.పై ఆగ్రహం



**మేజర్ న్యూస్, నంగునూరు:-**

మధ్యాహ్న భోజనంలో విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలు తప్పవని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి హెచ్చరించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం బద్దిపడగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని మధ్యాహ్న భోజన ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె హైమావతి సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. పప్పు, బెండ కాయ సాంబారు, గుడ్డు మాత్రమే వండారని కామన్ డైట్ మెనూలో భాగంగా ఇంకో కూర వండలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు పౌష్టికాహారం అందించడమే మధ్యాహ్న భోజన ఉద్దేశం అని తెలిపారు. వంట సరుకులు, చేసిన కూర పర్యవేక్షణ లేకపోవడం

మిగతా 2 లో..

# జిపిఓ లు నిర్వహించవలసిన విధుల పై శిక్షణ

## ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి.

**తూప్రాన్ : మేజర్ న్యూస్**

తూప్రాన్ డివిజన్ పరిధిలో నూతనంగా నియమితులైన గ్రామ పాలన అధికారులకు అవగాహన నిర్వహించారు, సోమవారం మున్సిపల్ కార్యాలయం లో సమావేశంలో



మిగతా 2 లో..

## డీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికపై సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి
# వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ




**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

రెండవ రోజు కాంగ్రెస్ నాయకులతో సమావేశం నిర్వహించిన ఎఐ సి సి అబ్జర్వర్ ఒక్కో నేతతో

మిగతా 2 లో..

# విధులను పారదర్శకంగా నిర్వహించాలి

## జిల్లా కలెక్టర్

**సిద్దిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్.....**



2 లో..

## దుబ్బాక బస్ డిపో పునరుద్ధరణకు
# ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి..

**దుబ్బాక మేజర్ న్యూస్:**

బస్సు భవన్ లో టి.జి.ఎస్.ఆర్.టి.సి చైర్మన్ యండి. నాగిరెడ్డి ని సోమవారం రోజున మర్యాదపూర్వకంగా కలిసి దుబ్బాక బస్ డిపోను పూర్తిస్థాయిలో



మిగతా 2 లో..

### డీసీసీ ప్రెసిడెంట్ ఎన్నికపై సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ నేతల నుంచి

# వ్యక్తిగతంగా అభిప్రాయ సేకరణ



(మొదటి పేజీ తరువాయి..)

వ్యక్తిగతంగా మాట్లాడుతూ వివరాలు తీసుకున్నారు.కార్యక్రమానికి హాజరైన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, డీసీసీ అధ్యక్షురాలు, టీజీఐఐసీ ఛైర్ పర్సన్ నిర్మల.ఆసక్తి వున్న ప్రతి ఒక్కరూ ప్రెసిడెంట్ పోస్ట్ కోసం దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పిన ఏఐసీసీ అబ్జర్వర్ జరీత అధ్యక్ష పదవి ఎంపికలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలు, 50ఏళ్ల లోపు వారికి 50 శాతం రిజర్వేషన్ ఉంటుందని చెప్పిన జరీత మిగతా వారికి 50శాతం రిజర్వేషన్ ఉంటుంది.. ఎవరైనా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పిన జరీత సంగారెడ్డి, సదాశివపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, స్థానిక నాయకులు, కార్యకర్తలతో సమావేశమై.. పార్టీ పటిష్ఠత, డీసీసీ అధ్యక్షు పదవి ప్రాధాన్యత.. తదితర అంశాల మీద దిశానిర్దేశం అనంతరం బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్లు, యూత్, మహిళా,మైనారిటీ, గిరిజన, ఎస్సీ కాంగ్రెస్ నేతలు, సీనియర్ నాయకులతో వ్యక్తిగతంగా ఒక్కొక్కరితో మాట్లాడి జరిత వారి అభిప్రాయాలు తీసుకున్నారు.

# విధులను పారదర్శకంగా నిర్వహించాలి

(మొదటి పేజీ తరువాయి..)

సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం రోజున కలెక్టరేట్ భూ- భారతి మరియు రెవెన్యూ అధికారులు సిబ్బంతో జిల్లా కలెక్టర్ హైమావతి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.....భూ భారతిలో ఆయా మండల తహసీల్దార్ల నుండి వచ్చిన అప్లికేషన్లు పెండింగ్ లో ఉంచకుండా డిస్పోజల్ చెయ్యాలని తెలిపారు. అలాగే కలెక్టరేట్ లోని సెక్షన్ సూపరిండేంట్ ల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు కేటాయించిన విధులను అత్యంత పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. సెక్షన్ లో పెండింగ్ ఉన్న అప్లికేషన్ లను వేగంగా పూర్తి చెయ్యాలని పనుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులు సమన్వయం తో పని చెయ్యాలని ఆదేశించారు.

## దుబ్బాక బస్ డిపో పునరుద్ధరణకు ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి..

(మొదటి పేజీ తరువాయి..)

పునరుద్ధరించాలని మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ1996 సెప్టెంబర్ 9న ప్రజల విరాళాలతో సుమారు 5 ఎకరాల స్థలాన్ని బస్ డిపో కోసం కేటాయించగా 1998 ఆగస్టు 26న 54 బస్సులతో డిపో ప్రారంభమైందని తెలిపారు. ప్రారంభం నుండి దుబ్బాక డిపో అత్యుత్తమ సేవలు అందిస్తూ 137 మంది సిబ్బంది ప్రతిరోజు 14,014 కి.మీ. ప్రయాణం చేసి రూ.8 లక్షల దినసరి ఆదాయం సాధిస్తున్నారని వివరించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఆర్టీసీ నష్టాల కారణంగా 2006 డిసెంబర్ 31న డిపో మూసివేయబడినప్పటికీ ప్రజలు ప్రజాప్రతినిధుల నిరసనలతో వారం రోజుల్లోనే 10 బస్సులతో పునఃప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం బస్సుల సంఖ్య 35కి పెరిగి రాష్ట్రస్థాయిలో ఆదాయ పరంగా ముందున్న డిపోలలో దుబ్బాక డిపో ఒకటిగా నిలుస్తోందని ఇటీవల 2025 రాఖీపూర్ణిమ సందర్భంగా రాష్ట్రంలో 8వ స్థానం ఉమ్మడి జిల్లాలో 2వ స్థానం సాధించిందని చెప్పారు.దుబ్బాక డిపో నుంచి నిజామాబాద్ శ్రీశైలం కరీంనగర్ వేములవాడ ముస్తాబాద్ రామాయంపేట దౌల్తాబాద్ చేగుంట దొమ్మాట యాదగిరిగుట్ట వంటి రూట్లలో కొత్త సర్వీసులు ప్రారంభించాల్సిందిగా ఎంపీ రఘునందన్ రావు విజ్ఞప్తి చేశారు.అలాగే దుబ్బాక బస్ డిపోకు కొత్త డిపో మేనేజర్‌ను నియమించి 60 బస్సులతో పూర్తిస్థాయి పునరుద్ధరణ చేపట్టాలని ఎండీ నాగిరెడ్డి ని కోరారు.

**కుకునూరుపల్లి,మేజర్ న్యూస్..**

## సూర్య ఎఫెక్ట్....

నేటి దినపత్రిక సూర్య ప్రచురించిన కలకలమ్మ చెరువులో చికెన్ సెంటర్ల వ్యర్థాలు అనే కథనానికి స్పందించిన ఎంపీడీవో రాంప్రసాద్, సోమవారం చికెన్ సెంటర్ల దుకాణ దారులతో సమావేశం నిర్వహించారు .చెరువు లలో కానీ బహిరంగ ప్రదేశాల్లో గాని వ్యర్థాలు పోయరాదు. పోసినచో 20000 రూపా యలు జరిమానా విధిస్తామని తీవ్రంగా హెచ్చరిస్తూ చట్టపరమైన చర్యలు తీసుకో బడతాయని దుకాణదారులకు తెలియజేశారు.సమావేశంలో పంచా యతీ సెక్రెటరీ సప్నారెడ్డి కారోబర్లు శ్రీధర్ రాజు చికెన్ సెంటర్ దుకాణదారులు పాల్గొన్నారు.


కళకళమ్మ చెరువులో చికెన్ సెంటర్ల వ్యర్ధాలు

వీధి కుక్కలు స్వైర విహారం...గ్రామపంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వైఖరి....

## సర్పంచ్ అదృష్టం ఎవరిదీ?

(మొదటి పేజీ తరువాయి..)

అత్యధిక ఆదాయం గల గ్రామంగా నిలుస్తోంది.

రిజర్వేషన్ గజిబిజీతో రాజకీయ సమీకరణాలు మారే పరిస్థితి

ప్రభుత్వం ప్రకటించిన 42 శాతం బీసీ రిజర్వేషన్ల నేపథ్యంలో, సర్పంచ్ స్థానం బీసీ జనరల్, ఎంపీటీసీ బీసీ మహిళాగా ప్రకటించడంతో ఆశావహులందరూ రంగంలోకి దిగారు. రాజకీయంగా ప్రభావం ఉన్న కుటుంబాల నుంచే కాకుండా, కొత్త ముఖాలు కూడా టికెట్ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. తాజాగా హైకోర్టు స్టే కారణంగా ఎన్నికల ప్రక్రియ తాత్కాలికంగా ఆగిపోయింది. దీంతో 42 శాతం రిజర్వేషన్ల పద్ధతిని రద్దు చేసి పాత రిజర్వేషన్ విధానాన్ని అమలు చేస్తే, సర్పంచ్ లేదా ఎంపీటీసీ సీటు జనరల్ వస్తుందని ప్రచారం జోరందుకుంది.

“ప్రథమ పౌరుని అదృష్టం ఎవరిదీ?” గ్రామ రాజకీయాల్లో ఉత్కంఠ

గ్రామంలో సీనియర్ నాయకులు, యువకులు, పరిశ్రమల యజమానులు కూడా రాజకీయంగా చురుకుగా ఉన్నారు. ఈసారి మల్లేపల్లి ప్రథమ పౌరుడు ఎవరు? అన్నది మండల రాజకీయాల్లో పెద్ద చర్చాంశంగా మారింది.ఎన్నికల నోటిఫికేషన్ విడుదలయ్యేంతవరకు రిజర్వేషన్ల ప్రకటన కోసం వేచి చూడాల్సిందే.ఎల్లేపల్లి సర్పంచ్ పీఠం ు పారిశ్రామిక గ్రామం, కోట్ల ఆదాయం, రాజకీయ ప్రతిష్ఠ అన్నీ కలిసిన హాట్‌సీటుగా ఉత్కంఠ రేపుతోంది.

## మధ్యాహ్న భోజనంలో మెనూ పాటించాలి

(మొదటి పేజీ తరువాయి..)

పట్ల ప్రధానోపాధ్యాయురాలు పద్మపై ఆగ్రహించారు. భవనం పైనుండి నీరు కారుతున్నా పట్టించుకోవట్లేదని మండిపడ్డా రు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉన్నందుకు గాను కఠిన చర్యలు తీసుకోవాలని డిఈఓ ఎల్లెంకి శ్రీనివాసరెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు. ప్రతిరోజు మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం పెడుతున్నది లేనిది విద్యార్థులను ఆరా తీశారు. భోజనం రుచికరంగా పెడుతున్నారా అని విద్యార్థులను ప్రశ్నించారు. విద్యార్థులకు వడ్డించే ప్రక్రియను పరిశీలించారు. అన్నం సాంబారు సరిపడినంత పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులకు స్వయంగా వడ్డించారు. ఆహారం సరిపడినంత తినాలని పారవేయకూడదని విద్యార్థులకు తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తింటూ విద్యార్థులను ఆప్యాయంగా పలకరించారు. బాగా తినాలని తింటేనే చదువుకోడానికి శక్తి వస్తుందని చెప్పారు. జీవితంలో ఒక లక్ష్యం పెట్టుకోని చదవాలని సూచించారు. మంచి క్రమశిక్షణ అలవాట్లతో ఉన్నత స్థాయికి ఎదగాలని చెప్పారు. నాణ్యమైన ఆహార పదార్థాలను మాత్రమే వాడాలని కూరల్లో రుచి మెరుగుపరచాలని వంట సిబ్బందిని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించాలని లేనిచో కఠిన చర్యలు తప్పవని హెచ్. ఎం. ను హెచ్చరించారు.

## జిపిఓ లు నిర్వహించవలసిన విధుల పై శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

ఆర్.డి.ఓ జయ చంద్రా రెడ్డి మాట్లాడుతూ వివిధ భూ సంబంధిత చట్టాలు, ప్రభుత్వ పథకాలు మరియు గ్రామ పాలన విధానాలపై అవగాహన కల్పించారు. ప్రత్యేకంగా “భూ భారతి చట్టం గురించి వివరించి, గ్రామ స్థాయిలో భూముల రికార్డుల డిజిటల్ నిర్వహణ, ప్రజలకు సులభంగా భూమి వివరాలు అందుబాటులో ఉంచడం, భూములపై అనధికార ఆక్రమణలు నివారించడం వంటి అంశాలను స్పష్టం చేశారు.అలాగే, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సామాజిక సంక్షేమ పథకాల అమలులో గ్రామ పాలన అధికారుల బాధ్యతలను గుర్తుచేస్తూ, పథకాలు పారదర్శకంగా మరియు అర్హులైన వారికి లబ్ధి చెందేలా కృషి చేయాలని సూచించారు.. మాండల రెవెన్యూ అధికారులు తహసీల్దార్లు, చంద్రశేఖర్ రెడ్డి, జ్ఞాన జ్యోతి, ఆంజనేయులు, నాయబ్ తహసీల్దార్లు శ్రీకాంత్, ప్రభుదాస్ ,రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, ప్రేమ్ కుమార్, నర్సింగ్ యాదవ్, మరియు రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎండి నీ సన్మానించిన మెదక్ డిపో నాయకులు:

**కొల్చారం మేజర్ న్యూస్**

నూతనంగా రాష్ట్ర ఆర్టీసీ ఎండిగా బాధ్యతలు తీసుకున్న శ్నాగిరెడ్డి ఎం.డి.ని హైదరాబాద్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించిన మెదక్ ఆర్టీసీ నాయకులు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎం. రాధకిషన్ రావు, రీజినల్ నాయకులు సంగమేశ్వర్, మెదక్ డిపో నాయకులుకొత్త రాజు, పడిగే నర్సిములు తదితరులు పాల్గొన్నారు.



## ఆన్లైన్ ఆఫర్లు, ఏపీకే ఫైల్స్ లాంటి

# నకిలీ లింక్స్ ఓపెన్ చేయవద్దు

## సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలి ఎస్సై చైతన్య కిరణ్



**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

సైబర్ నేరాల నివారణకు అప్రమత్తతే ప్రధాన ఆయుధం సమాజంలో వేగంగా పెరుగుతున్న సైబర్ నేరాలైన ఆన్‌లైన్ ఆఫర్లు, డిస్కౌంట్లు అంటూ ఫేక్ లింక్స్ పంపి ఖాతాలను ఖాళీ చేయడం, వాట్సాప్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌ల ద్వారా నకిలీ ఎపికే ఫైల్స్ పంపించడం వంటి పద్ధతులు మోసగాళ్లు విస్తృతంగా ఉపయోగిస్తున్నారని ఇలాంటి విషయాల్లో ప్రజలు అప్రమత్తం సోషల్ మీడియాలో కనిపించే ఆఫర్/డిస్కౌంట్ లింక్స్ ఎప్పటికీ ఓపెన్ చేయవద్దు. ఇలాంటి లింక్స్ లేదా ఫైల్స్‌ను ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. ముఖ్యంగా వాట్సాప్‌లో వచ్చే ఏవైనా ఎపికే ఫైల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయకండి. మోసపూరిత ఎపికే ఫైల్స్ ఉదాహరణలు లేదా ఏ ఇతర ఎపికే ఫైల్, ఇలాంటి ఫైల్స్ ఓపెన్ చేసిన వెంటనే, మీ ఫోన్ హ్యాక్ అవుతుంది. మీ ఫోన్ పూర్తిగా మోసగాళ్ల కంట్రోల్ లోకి వెళ్లిపోతుంది. ఫోన్‌లో ఉన్న డేటా, ఫోటోలు, కాంటాక్ట్స్ దొంగిలించబడతాయి. మీ బ్యాంక్ అకౌంట్స్ నుంచి డబ్బులు దోచుకుంటారు. ఎవరైనా మోసపూరిత లింక్స్ లేదా ఎపికే ఫైల్స్ గమనించినట్లయితే వెంటనే 1930 (సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్) కు కాల్ చేయండి, లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయండి అని తెలిపారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి, ఇలాంటి సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలి అని ఎస్సై చైతన్య కిరణ్ సూచించారు

# ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రసాయన డ్రమ్ముల కలకలం

## నార్కోటిక్ అధికారుల బృందం తనిఖీలు ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు



**జిన్నారం మేజర్ న్యూస్:**

గడ్డపోతారం మున్సిపల్ పారిశ్రామిక వాడలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో కెమికల్ డ్రమ్ములు దాచి పెట్టారనే విశ్వసనీయ సమాచారం మేరకు నార్కోటిక్ అధికారులు ఆదివారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఫంక్షన్ హాల్ లో హెటిరో పరిశ్రమకు చెందిన రసాయన, పౌడర్ డ్రమ్ములను పెద్ద ఎత్తున నిల్వచేసి ఉంచడానికి అధికారుల బృందం గుర్తించారు. రామ్ కి వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ కు తరలించాల్సిన ప్రమాదకర కెమికల్ డ్రమ్ములను ఫంక్షన్ హాల్ లో దాచడాన్ని నార్కోటిక్ అధికారుల బృందం బట్టబయలు చేశారు. ఈ వ్యవహారంపై అన్ని కోణాల్లో సమగ్ర దర్యాప్తుకు ఆదేశించారు నార్కోటిక అధికారులు ఘన వ్యర్థాలను, రసాయనాలను శాంపిల్ సేకరించారు. ఘటనపై ఫంక్షనల్ యజమాన్యం, పరిశ్రమ యజమాన్యం పై కేసు నమోదు చేశారు. కార్యక్రమంలో బొల్లారం పోలీసులు, ఎస్ ఐ కిష్టారెడ్డి, నార్కోటిక్ డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్, నార్కోటిక్ అధికారుల బృందం పాల్గొన్నారు.

# సంగారెడ్డి తాసిల్దారుపై కలెక్టర్కు ఫిర్యాదు.

**సంగారెడ్డి కలెక్టరేట్ మేజర్ న్యూస్.**

సంగారెడ్డి మండల తాసిల్దారు ప్రవర్తనపై స్థానిక జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం నాడు వారు కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి, తాసిల్దారు తాత్పర్యం వల్ల తమ న్యాయమైన హక్కులు పొందలేమని ఫిర్యాదు చేశారు. జర్నలిస్టుల సమాచారం ప్రకారం ౹ ప్రభుత్వం నుంచి జర్నలిస్టులకు గృహ ఫ్లాట్ల కేటాయింపులో పారదర్శకత పాటించడం లేదని, తమ ఫిర్యాదులను తాసిల్దారు లెక్కచేయడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రజావాణిలా ఇచ్చిన ఫిర్యాదు పై . పలుమార్లు ఫిర్యాదులు ఇచ్చినప్పటికీ, “ఆర్ఐ చూసుకుంటాడు, రికార్డు రాయిస్తాడు” అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. “జర్నలిస్టుల సమస్యల పట్ల ఇంత తక్కువ ప్రాధాన్యం చూపడం బాధాకరం. ఏమైనా లోపాయికారీ ఒప్పందం చేసుకున్నారా?” అని కొందరు జర్నలిస్టులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ స్వయంగా విచారణ జరిపి, నిజమైన అర్హులైన జర్నలిస్టులకు ఇల్ల స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.



## పోలియో రహిత సమాజాన్ని నిర్మించాలి

### డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ గాయత్రిదేవి

**న్యాల్కల్, సూర్య మేజర్ న్యూస్ :**



ఐదేండ్లలోపు చిన్నారులందరికీ తప్పకుండా పోలియో చుక్కలు వేయించాలని సంగారెడ్డి జిల్లా డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ గాయత్రి దేవి అన్నారు. పల్స్ పోలియో చుక్కల కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు మండల కేంద్రమైన న్యాల్కల్ తోపాటు మిర్జాపూర్ పీహెచ్ సీ సెంటర్ పరిధిలలో నిర్వహిస్తున్న పోలియో చుక్కల కార్యక్రమాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల చిన్నారులకు ముందుస్తుగా వ్యాధులు రాకుండా ఉండేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించి తప్పని సరిగా వేయించాలని సూచించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో బృందాలు ఎంత మంది చిన్నారులకు పోలి యో చుక్కలు వేశారో ఆరా తీశారు. ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయాలని సిబ్బందిని ఆదేశించారు. ఆమె వెంట సీహెచ్ఓలు మొగులయ్య, సుదర్శన్, హెల్త్ సూపర్ వైజర్ మార్త, మెడికల్ ఆఫీసర్ అమృత్ రాజ్ తదితరులు ఉన్నారు.

## సివిల్ రైట్స్ డే నిర్వహించాలని వినతి

**రాయికోడ్, సూర్య మేజర్ న్యూస్**

మండలంలో నిలిచి పోయిన సివిల్ రైట్స్ డే (పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని పునః ప్రారంభించాలని ఆయా గ్రామాల దళితులు సోమవారం



నాడు తహసీల్దార్ ఆశజ్యోతి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతం లో తహసీల్దార్ అద్వర్యం లో మండలం లోని గ్రామాల్లో దళిత వాడల్లో పౌర హక్కుల పరిరక్షణ దినోత్సవాన్ని నిర్వహించేవరన్నారు. గత కొన్ని నెలలుగా ఆ సమావేశాలు నిలిపి పోయాయిన్నారు. తిరిగి ప్రతి నెల సమావేశాలు నిర్వహించి పౌరుల మధ్య వివక్ష లేని సమాజ నిర్మాణం కోసం కృషి చేయాలనీ కోరారు. గ్రామాల్లో కుల వివక్ష లేకుండా ప్రభుత్వ చట్టాల పై ప్రజల్లో అవగాహన పెంచాలని విన్నవించారు. ఉయొక్క కార్యక్రమం లో దళితులు మేతరీ ప్రవీణ్ కుమార్, రాజు, శాంసన్, ఆనంద్, లక్ష్మణ్, యాదుల్ తదితరులు ఉన్నారు.

## గంజాయి రహిత సమాజంలో భాగస్వాములు కావాలి.


**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

బాధ్యత గల పౌరులందరూ గంజాయి రహిత సమాజంలో భాగస్వాములు కావాలని హుస్నాబాద్ ఏసిపి సౌదారపు సదానందం అన్నారు. సోమవారం పట్టణంలోని ఆటో డ్రైవర్లకు అక్రమ గంజాయిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంజాయి సరఫరా చేసే వ్యక్తులు ఆటోలలో సైతం ప్రయాణాలు సాగిస్తారని అనుమానాస్పదంగా, టెన్షన్లో ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే డయల్ 100 కు సమాచారం అందించాలని సూచించారు. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై పటిష్టమైనదిగా ఏర్పాటు చేయడం జరిగిందని గంజాయి రహిత జిల్లాగా దిద్దేందుకు మీ వంతు సహాయ సహకారాలు అందించాలని తెలిపారు. హిరితో స్థానిక ఎస్సై లక్ష్మారెడ్డి ఉన్నారు.



# ఘనంగా ముగిసిన ఇర్ఫాని దర్గా 23వ ఉర్సు ఉత్సవాలు





**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

సంగారెడ్డి పట్టణ శివారులోని హజ్రత్ మౌలానా అల్ హాజ్ హాబీబ్ అహ్మద్ బిన్ ఒమర్ అల్ మారూఫ్ హాబీబ్ ఇర్ఫాన్ అలీ షా బంద నవాజి (ఇర్ఫాని దర్గా) 23వ ఉర్సు ఉత్సవాలలో %టూజజ% వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. భక్తులతో పాటు సంగారెడ్డి నియోజకవర్గం ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నానని జగ్గారెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఉర్సు ఉత్సవాలలో ఏర్పాటు చేసిన ఖవ్వాలి కార్యక్రమంలో భక్తులు కాంగ్రెస్ నాయకులతో కలిసి జగ్గారెడ్డి పాల్గొన్నారు..రెండు రోజుల పాటు జరిగిన ఉర్సు ఉత్సవాలకు సహకరించిన ప్రతీ ఒక్కరికి పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ ప్రత్యేకంగా ధన్యవాదములు తెలిపారు. ప్రతి ఏడాది రెండు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలకు పెద్ద ఎత్తున భక్తులు హాజరై మొక్కులు తీర్చుకున్నారని అన్నారు,.ఉర్సు ఉత్సవాలలో వివిధ దర్గాల పీఠాధిపతులతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేసారని ఇర్ఫానీ దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ అన్నారు..కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హఫీజ్ షేక్ షఫీ, కూన సంతోష్, కిరణ్ గౌడ్, మహేష్ మరియు అహ్మద్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, నోమాన్ బిన్ ఉమర్ ఇర్ఫానీ, ఆర్గనైజింగ్ ఇంచార్జ్ దర్గా కమిటీ షేక్ షకీల్ అహ్మద్ ఇర్ఫానీ, షబ్బీర్ అహ్మద్ హష్మీ, సయీద్ బిన్ సాలెహ్, మహమ్మద్ బిన్ యహియ ఇర్ఫానీ, సలీమ్ ఖాన్,మీర్ అసద్ అలీ ఇర్ఫానీ, అతర్ గౌస్వి తదితరులు పాల్గొన్నారు...

# స్విమ్మర్ ఎమ్.ఎ. రెహమాన్ కు ఇర్ఫానీ అవార్డు



**సంగారెడ్డి సూర్య మేజర్ న్యూస్**

స్విమ్మింగ్ లో విశేష ప్రతిభ కనబరిచి జిల్లా,రాష్ట్ర స్థాయి పోటీల్లో పతకాలు సాధించి విజయవాడ,బెంగళూర్ లో జాతీయస్థాయిలో పాల్గొన్న సంగారెడ్డి పట్టణానికి చెందిన యువ స్విమ్మర్ మహమ్మద్ అబ్దుర్ రహమాన్ సిద్ధిఖ్ కు ఇర్ఫాని దర్గా పీఠాధిపతి హజ్రత్ హకీమ్ ఒమర్ బిన్ అహ్మద్ సజ్జద్ యే నషీన్ బార్గ ఇర్ఫానీ, స్థానిక ఎమ్మెల్యే తనయుడు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చింతా సాయినాథ్, టి యు డబ్ల్యూ జే ఐ జేయు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ఏ కె ఫైసల్ చేతుల మీదగా ఇర్ఫానీ అవార్డు ను అందజేశారు అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత క్రీడలలో ముందుకు సాగి రాష్ట్రానికి, దేశానికి పేరు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన ఎమ్ ఎ రెహమాన్ క్రమశిక్షణతో, కష్టపడి సాధించిన విజయం అందరికీ ఆదర్శమని అభినందించారు. పేద కుటుంబం నుంచి వచ్చి మెడికల్ కాలేజీలో ఫ్రీ సీట్ సంపాదించిన మహమ్మద్ ఒబేద్ కు అదేవిధంగా స్విమ్మింగ్ లో ప్రతిభ కనబరిచిన మహమ్మద్ అబ్దుర్ రెహమాన్ సిద్ధిఖ్ లకు ఒక్కొక్కరికి 15 వేల చొప్పున 30 వెళ్ళ రూపాయలు ఖాక్ ఎ తైయిబా ఫౌండేషన్ తరపున మహమ్మద్ అలీ అసీర్ సాహెబ్ నగదు పురస్కారాన్ని అందజేశారు.

# రోడ్డు మరమ్మతుల కోసం వినతి పత్రం

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**

సోమవారం సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ కి నాక్సన్పల్లి గ్రామం సదాశివపేట మండలం కి సంబంధించిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది .అకాల వర్షాలు కురవడంతో నాక్సన్ పల్లికి సంబంధించినటువంటి నల్లవాగు పొంగి గ్రామా బీటీ రోడ్ పూర్తిగా తెగిపోయి రాకపోకలు నిలిచిపోయాయి కావున ఈ విషయాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ అయినటువంటి మన చంద్రశేఖర్ కు వెంటనే తాత్కాలిక మరమ్మత్తుల పనులు ప్రారంభించాలని కోరుతూ వినతి పత్రం ఇవ్వడం జరిగింది కార్యక్రమంలో భాగంగా టిఆర్ఎస్ యువ నాయకులు గణేష్ మరియు శివకుమార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు .సంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ చంద్రశేఖర్ వెంటనే స్పందించి తాత్కాలికంగా మరమ్మత్తుల కోసం 1,50,000 సాంక్షన్ చేయడం జరిగింది

# నేడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం:

**కొల్చారం మేజర్ న్యూస్**

కొల్చారం మండలంలో నేడు వరి ధాన్యంకొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఈ రోజున ఉదయం 11 గంటలకు కొంగోడు జలాల్పూర్ అంసాన్పల్లి కొల్చారం మరియు వరిగుంతం గ్రామాలలో నర్సాపూర్ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నాయకురాలునర్సాపూర్ నియోజకవర్గ శాసన సభ్యురాలు శ్రీమతి సునీత లక్ష్మారెడ్డి చేతుల మీదుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుంది కావున ఇట్టి కార్యక్రమానికి కొల్చారం మండల రైతు సోదరులు మాజీ జడ్పిటిసిలు ఎంపీపీలు ఎంపిటీసీలు సర్పంచులు మరియు సింగల్ విండో చైర్మన్లు బారాస కార్యకర్తలు పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని మనవి రాంపల్లి గౌరీ శంకర్ కొల్చారం మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు.

# ఆరుద్ర నక్షత్ర వేడుకలు

**సదాశివపేట సూర్య మేజర్ న్యూస్**



తెలంగాణ వీరశైవ జంగమ అర్చక పురోహిత సంక్షేమ సంఘం సంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో సోమవారంనాడు సదాశివపేట మండలం ఆరూర్ గ్రామ శివారులో కొలువైన శ్రీ లక్ష్మి, కాలభైరవ, కుబేర స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు జిల్లా అర్చక సంఘం అధ్యక్షులు మడుపతి సంతోష్ స్వామి ఆధ్వర్యంలో సృష్టి స్థితిలయ తిరోధాన కారకుడు అయినటువంటి పరమేశ్వరునికి అత్యంత ప్రీతికరమైన నక్షత్రం ఆరుద్ర నక్షత్రం, కావున ఆరోజు ప్రతి ఒక్కరూ అర్చకులు లోక కళ్యాణార్థం, దేశం సుభిక్షంగా ఉండడానికి పాడిపంటలు సమృద్ధిగా పండడానికి మహాన్యాస పూర్వక శత రుద్రాభిషేకం నిర్వహించరూ.ఈ కార్యక్రమానికి శ్రీ శ్రీ 108 వీరేశ్వర శివాచార్యా మహాస్వామి ధనసిరి అప్పగారు పాల్గొని భక్తులకు ఉపన్యాసం చేశారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యనిర్వహక్కులు, గౌతమ్ స్వామి,అయ్యప్పస్వామి,ఆడివయ్య స్వామి,రాష్ట్ర అధ్యక్షుడు వీరయ్య స్వామి ,నరేష్ స్వామి,నగేష్ స్వామి,బసవలింగం స్వామి,తదితర అర్చకులు పాల్గొన్నారు.

# గౌరమ్మ పూజల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలోని జ్యోతినగర్'లో నివసించే శ్రీకాకుళం జిల్లా మహిళలు సోమవారం గౌరమ్మ పూజా కార్యక్రమాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఈ పూజలకు కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ వి.చంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గౌరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా అత్యంత వైభవంగా మహిళలు గౌరమ్మ పూజలను జరుపుకోవడం సంతోష'నియమన్నారు. విభిన్న ఆచార సాంప్రదాయాలకు బొల్లారం వేదికగా నిలుస్తుంది అన్నారు. గౌరమ్మ చల్లని చూపులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు నాయకులను ఘనంగా సన్మానించారు. అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో చంద్రారెడ్డి భక్తులకు అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సంపత్ రెడ్డి , శ్రీధర్ రెడ్డి , మాజీ వార్డ్ మెంబర్ భాస్కర్ , శేఖర్ , రాజేశ్వరీ, విజయ , ఇందు, పుష్ప , నాగేశ్వర్ రావు , సింహాచలం , ప్రసాద్ , జైరాం , ఢిల్లీ , సాయి , ప్రిన్స్ , జనార్దన్ , రమణ , వెంకట్రావు , ముత్యాలు , మాణిక్యం , నవీన్ , కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు , భక్తులు పాల్గొన్నారు.



# దళారులను నమ్మి మోసపోవద్దు

## -కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించాలి -మండలంలో పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం





**సిద్దిపేట రూరల్, మేజర్ న్యూస్:**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఏపీఎం ధర్మ సాగర్, సీసీ హనుమంత రెడ్డి లు అన్నారు. మండలపరిధిలోని చిన్నగుండవెల్లి, చింతమడక, సీతారాంపల్లి, తోర్నాల, బుస్సాపూర్, పుల్లూరు గ్రామాలలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని కల్లాల వద్దనే ఆరబెట్టుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2389, సాధారణ రకం ధాన్యానికి రూ. 2369 మద్దతు ధరకు కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి, మాధవరెడ్డి, రంగారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఐకేపీ సీసీలు హనుమంత రెడ్డి, ఆనంద్, వీఓలు జ్యోతి, రాణి, సాధన, జ్యోతి, ఉమా, రమేష్, వీఓఏలు మమత, విజయ, ఏఈఓలు శ్రీనివాస్,ప్రదీప్, గీత,పంచాయతీ కార్యదర్శి భవాని, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర బందును విజయవంతం చేయాలి.

## 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలకు ఉద్యమించాలి.. బీసీ సంఘంల నాయకులు. మచ్చ శ్రీనివాస్.



**దుబ్బాక మేజర్ న్యూస్:**

దేశ చరిత్రలో ఏ నాయకుడు ఏ పార్టీ చేయని తెగింపు నిర్ణయాన్ని తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్నారని. బి సి సంఘాల నాయకులు మచ్చ శ్రీనివాస్ అన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నిర్ణయాన్ని మింగుడు పడని కొన్ని అగ్రవర్ణ పార్టీలు బీసీల నోటికాడ బుక్కని లాక్కున్నాయని వారు అన్నారు. బీసీలను కేవలం ఓట్లు వేసి యంత్రాలుగానే రాజకీయ పార్టీలు వాడుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు 42 శాతం రిజర్వేషన్ కోసం బలంగా ఉద్యమించే లక్ష్యంతో ఈనెల 18న బందుకు పిలుపునిచ్చారని ఆయన తెలిపారు. జెండాలు ఎజెండాలు పక్కనపెట్టి బీసీ లందరూ కలిసి ఉద్యమించే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. బంధు విజయవంతం చేసేందుకు బీసీ కుల విద్యార్థి ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలు జేఏసీగా ఏర్పడాలని ఆయన తెలిపారు. ఈనెల 18న జరిగే బందుకు దుబ్బాక పట్టణంలో ఉన్న వ్యాపార వాణిజ్య విద్యాసంస్థలు సహకరించాలని పట్టణంలో ఉన్నటువంటి అన్ని బిసి కుల సంఘాల నాయకులు బందులో పాల్గొని బందును విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ కరణంపల్లి రమేష్. వెంకట్ చారి అనంతుల స్వామి కీసరి శ్రీనివాస్ పంపని రాజు కుమార్ నాగరాజ్ ముత్యాలు సార్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి ఫుట్బాల్ పోటీలకు ఎంపికైన వరికోల ఉన్నత పాఠశాల విద్యార్థి

**సిద్ధిపేట ప్రతినిధి , మేజర్ న్యూస్.....**

పాఠశాల క్రీడా సమాఖ్య (ఎస్జిఎఫ్)ఆధ్వర్యంలో జరుగుతున్న క్రీడలలో భాగంగా అండర్ -17 ఫుట్బాల్ పోటీలకి ఉమ్మడి మెదక్ జిల్లా నుండి రాష్ట్రస్థాయిలో ఆడటానికి కోహెడ మండలం లోని వరికోలు ఉన్నత పాఠశాల విద్యార్థి గండికోట అక్షయ్ కుమార్ ఎంపిక అయ్యాడని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేది తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల బృందం అక్షయ్కుమార్ ను సన్మానించి. అభినందనలు తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు..

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి ఎంపిక



**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట భూంపల్లి మండల పరిధిలోని పోత రెడ్డి పేట గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జ్ఞానేశ్వర్ జాతీయ స్థాయి అథ్లెంటిక్ పోటీకి ఎంపిక అయినట్లు ప్రధానోపాధ్యాయులు కే మల్లేశం తెలిపారు.మెదక్ అవుట్ డోర్ స్టేడియం లో జరిగిన ఉమ్మడి జిల్లా ఎస్ జి ఎఫ్ అథ్లెటిక్స్ లాంగ్ జంప్ అండర్ 17 బాయ్స్ క్యాటగిరి ఈవెంట్లో జిల్లా పరిషత్ హై స్కూల్ పోతారెడ్డిపేట విద్యార్థి చాకలి జ్ఞానేశ్వర్ 5.41 మీటర్స్ దూకి బంగారు పథకంతో సత్తా చాటి. రంగారెడ్డి లో జరిగే రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ గేమ్స్ అథ్లెటిక్స్ పోటీలకి ఎంపిక కావడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా జ్ఞానేశ్వర్ నీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లేశం ఫిజికల్ డైరెక్టర్ ప్రవీణ్ ఉపాధ్యాయ బృందం అభినందిస్తూ రాష్ట్రస్థాయిలో కూడా మంచి ప్రతిభతో గెలుపొందాలని విద్యార్థికి ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగిందన్నారు.

# కంకణాల రాజమణిని పరామర్శించిన తెలంగాణ రాష్ట ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్




**దుబ్బాక మేజర్ న్యూస్:**

అక్బర్ పేట్ మండల పరిదిలోని పోతారెడ్డి,గ్రామంలో ఇటీవల కంకణాల రాజమణి ని కొట్టి దొంగతనం జరిగిన విషయం తెలుసుకొని వారిని పరామర్శించిన ఎస్సి ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోతరెడ్డి గ్రామ వాస్తవ్యులు కంకణాల రాజమణి పై అదే గ్రామానికి చెందిన జూకంటి మల్లారెడ్డి దాడి చేసి పుస్తెలుతాడు ను దొంగలించి రాజమణి పై త్రీవంగా దాడి చేశాడు,ఆ విషయాన్ని తెలుసుకున్న చైర్మన్ వెంకటయ్య రాజమణిని పరామర్శించి అధైర్య పడవద్దని అండగా ఉంటామని మనోధైర్యాన్ని ఇచ్చారు.ఆయనతో పాటు నాయకులు జన్నారెడ్డి బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ధర్మారం బుచ్చయ్య బొమ్మరి నరేందర్ మంద చంద్ర సాగర్ దయాసాగర్ మురళిప్రభాకర్ రాజు ఇతరులు ఉన్నారు.

# విద్యార్థి కుటుంబాన్ని పరామర్శించిన ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్

మేజర్ న్యూస్, నంగునూరు:-

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ జిల్లెల్ల గడ్డ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మృతి చెందిన నంగునూరు మండల కేంద్రానికి చెందిన విద్యార్థి సనాదుల వివేక్ కుటుంబాన్ని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, గ్రంథాలయ సంస్థ సిద్ధిపేట జిల్లా ఛైర్మన్ లింగమూర్తి సోమవారం నంగునూరులో పరామర్శించారు. విద్యార్థి తండ్రి సత్యనారాయణను ఓదార్చారు. గురుకుల పాఠశాలలో వివేక్ అనుమానాస్పదంగా మరణించారని, ఈ ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని వివేక్ కుటుంబ సభ్యులు కోరారు. వివేక్ మృతి పట్ల విచారం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బక్కి వెంకటయ్య, గ్రంథాలయ సంస్థ సిద్ధిపేట జిల్లా ఛైర్మన్ లింగమూర్తి వివేక్ మృతిపై విచారణ చేపట్టి న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దేవులపల్లి యాదగిరి, నాయకులు అల్లిబిల్లి నర్సింగరావు, రాగుల కృష్ణ, మాల మహానాడు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య సేవలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్



**సిద్ధిపేట ప్రతినిధి/ కోహెడ మేజర్ న్యూస్....**

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ హైమావతి సోమవారం రోజున ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.మలేరియా డెంగ్యూ కేసులపైన ఆరా తీశారు. అటెండెన్స్ ఓ పి రిజిస్టర్ వెరిఫై చేశారు. అటెండర్ విధులకు రాలేదని కలెక్టర్ ప్రశ్నించగా మెడిసిన్ కోసం సిద్దిపేట లోగల స్టోర్ వెళ్ళాడని తెలిపారు మెడిసిన్ సప్లై పిఎచ్ సి కి అందేలా చర్యలు తీసుకోవాలని డిఎంఅండ్ఎచ్ఓనీ ఫోన్ ద్వారా ఆదేశించారు. కావలసిన మెడిసిన్ ఒక నెల ముందే ఇండెంట్ పెట్టాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు. రోగులతో మాట్లాడుతూ జ్వరం, జలుబు దగ్గు లాంటి వ్యాధులు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా లేక నీటి నిల్వ వలన దోమలు పెరిగి కుట్టడం వలన డెంగ్యూ బారిన గురి అవుతారని అన్నారు. మన పరిసరాలు పరి శుభ్రంగా ఉంచుకుని ఆహారం వేడిగా ఉన్నపుడే తినాలని కాచి చాలార్చిన నీటినే తాగాలని రోగులకు సూచిస్తూ ఆసుపత్రికి వచ్చిన రోగులకు అవగాహన కల్పించాలని మెడికల్ ఆఫీసర్ ను ఆదేశించారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలి.......

మండలం లోని శనిగరం గ్రామంలో గల పరిధాన్య కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సెంటర్ లో అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలని సెంటర్ అధికారులకి తెలిపారు. తేమశాతం రాగానే గన్ని బ్యాగులు అందజేయాలని లోడ్ చేసిన వెంటనే లారీ లలో ఎక్కించాలని చూసుకోవాలని సెంటర్ సిబ్బంది కి తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అధికారులు తరుచు పర్యవేక్షణ చెయ్యాలని ఆదేశించారు.

# మొక్కజొన్న ధాన్యాన్ని దొంగలించిన దుండగుల అరెస్టు....

**మద్దూరు/మేజర్ న్యూస్....**



ఆరబోసిన మొక్కజొన్న ధాన్యాన్ని దొంగలించిన సంఘటన ఉమ్మడి మద్దూరు మండలంలోని కూటిగల్ గ్రామ శివారులో చోటుచేసుకుంది. మద్దూర్ ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపిన వివరాల ప్రకారం ఉమ్మడి మద్దూరు మండలంలోని కూటిగల్ గ్రామ శివారులోని జెనిగల వాగు బ్రిడ్జిపై కూటిగల్ గ్రామానికి చెందిన అల్ల కొమురయ్య కు చెందిన మొక్కజొన్న ధాన్యాన్ని ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. తమ సిబ్బందితో కలిసి ఆదివారం గాగిలాపూర్ గ్రామంలోని చెరువు కట్ట కింద మేక మల్లేశం వ్యవసాయ భావి వద్ద వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న క్రమంలో ఏపీ 36 టి ఏ 3709 ప్యాసింజర్ ఆటోలో మొక్కజొన్నలు నింపిన సంచులతో ప్రయాణిస్తూ ముగ్గురు వ్యక్తులు అనుమానాస్పదంగా ఉండడంతో వారిని విచారించినట్టు తెలిపారు. వారి విచారణలో గంటల శంకర్ హుస్నాబాద్, పండుగ సతీష్, హుస్నాబాద్, బడుగు సంపత్ మల్లంపల్లి, అక్కన్నపేట చెందిన వారిగా తేలినట్లు తెలిపారు. వారిని పూర్తిస్థాయిలో విచారించగా కూటికల్ గ్రామ శివారులో జనిగల వాగు బ్రిడ్జిపై ఆరబోసిన మొక్కజొన్న ధాన్యాన్ని దొంగలించినట్లు తెలిపినట్లు తెలిపారు. బాధితుడు కొమురయ్య సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దొంగతనానికి పాల్పడిన వ్యక్తులను అదుపులోకి తీసుకొని రిమాండ్ చేసి కోర్టుకి అప్పగించినట్లు ఎస్ఐ షేక్ మహబూబ్ తెలిపారు.

# సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య



**హుస్నాబాద్, మేజర్ న్యూస్ :**

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం జిల్లెల్లగడ్డలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య సోమవారం సందర్శించారు. ఈ నెల 7 వ తేదీన పాఠశాలలో అనుమానాస్పదంగా మృతి చెందిన విద్యార్థి వివేక్ ఘటనపై ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ లో వంటగదిని పరిశీలించి మీడియాతో మాట్లాడారు. విద్యార్థి వివేక్ మృతి చాలా బాధాకరమని, విద్యార్థి మృతిపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపి, కలెక్టర్ ను ఆదేశించడం జరిగిందన్నారు. ఎంక్వైరీ ఆఫీసర్ గా ఈడిఎస్సి కార్పొరేషన్ విజయ్ భాస్కర్ ను నియమిస్తామని కలెక్టర్ చెప్పారని వెల్లడించారు. విద్యార్థి మృతిపై హుస్నాబాద్ ఏసిపి ఇచ్చే రిపోర్ట్, పోస్టుమార్టం రిపోర్ట్, ఎంక్వయిరీ ఆఫీసర్ విజయభాస్కర్ ఇచ్చే రిపోర్ట్ ల ఆధారంగా చర్యలు తీసుకుంటామన్నారు. 12 మంది సహచర విద్యార్థులు, ఉపాధ్యాయున్ని కూడా విచారణ చేశామన్నారు. విద్యార్థి మృతిపై సమగ్ర విచారణ జరిపి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ మాలమహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న రాజు, రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ ఎలుక దేవయ్య, నియోజకవర్గ ఇన్చార్జ్ ఆరె కిశోర్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక ఆంజనేయులు, మీడియా సెల్ ఇంచార్జ్ జాల శ్రీనివాస్, అక్కన్నపేట మండలం నాయకులు గిరిమల్ల గిరి ప్రసాద్ మాషం కొమురయ్య, సుంకే రమేష్, గుమ్మడి సాయి శ్రీరామ్ తదితర కుల బంధువులు పాల్గొన్నారు.

# రైతులు కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యం విక్రయించాలి



**చేగుంట:: మేజర్ న్యూస్::**

రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోనే తమ ధాన్యాన్ని విక్రయించి,లబ్ధి పొందాలని చేగుంట తహసిల్దార్ శివప్రసాద్,ఎంపీడీవో చిన్నారెడ్డి అన్నారు. సోమవారం చేగుంట మండలం వడియారం గ్రామంలో చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు అయిత రఘురాములు సమక్షంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల కొనుగోలు కేంద్రాల మహిళా సంఘాల కొనుగోలు కేంద్రాలలో, సహకార సంఘాల కేంద్రాలలో మాత్రమే విక్రయించాలని వారు తెలిపారు. మధ్య దళారులను నమ్మి తక్కువ ధరకు ధాన్యాన్ని విక్రయించి రైతులు మోసపోవద్దని వారన్నారు. గతంలో మాదిరిగానే ఈ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకొని లబ్ధి పొందాలని సూచించారు. ధాన్యం విక్రయించిన వారం రోజు లోపల రైతుల ఖాతాలలో దాన్యానికి సంబంధించిన డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. కొనుగోలు చేసే సిబ్బంది మర్యాదగా ప్రవర్తించాలన్నారు. రైతులకు నష్టం కలిగించే ఎలాంటి చర్యలనైనా ఉపేక్షించేది లేదని వారు తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేసి పై అధికారులకు నివేదించడం మర్చిపోవద్దన్నారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రం నుండి ధాన్యాన్ని సంబంధిత రైస్ మిల్లులకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట కో-ఆపరేటివ్ కార్యదర్శి సందీప్ పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన ట్రాక్టర్ల సీజ్....

**మద్దూర్/మేజర్ న్యూస్...**

మండలంలోని దూల్మిట్ట గ్రామ శివారులో గల మోయతు మీద వాగి నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న రెండు ట్రాక్టర్లను దూల్మిట్ట రెవెన్యూ అధికారులు పట్టుకొని తహసిల్దార్ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దూల్మిట్ట గ్రామంలో నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నట్లు నమ్మదగిన సమాచారం మేరకు ఆర్ ఐ రవీందర్ కార్యాలయ సిబ్బందితోపాటు వెళ్లి అక్రమంగా ఇసుక తరలిస్తున్న స్థలాన్ని పరిశీలించి అక్రమ ఇసుక రవాణాకు పాల్పడుతున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు తెలిపారు. అక్రమ ఇసుక రవాణాకు పాల్పడిన రెండు ట్రాక్టర్లను పట్టుకొని తహసిల్దార్ కార్యాలయానికి తరలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా గోపాల్ పాల్పడితే చట్టాలు అయితే అక్కడనే చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

# ఫిర్యాదులను సత్వరంగా పరిష్కరించాలి



## జిల్లా కలెక్టర్

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను సత్వరంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హైమావతి అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి తమ సమస్యల జిల్లా అదనపు కలెక్టర్లు గరిమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్ లతో కలిసి జిల్లా కలెక్టర్ వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రజలు తమ సమస్యలు పరిష్కారం అవుతాయని నమ్మకంతో ప్రజావాణి కార్యక్రమానికి వచ్చేసి అందజేసిన ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించి అర్హతల మేరకు వెంటనే పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. జిల్లాలో పరిష్కారం కోసం వచ్చేసిన ప్రజల నుండి మొత్తం 114 దరఖాస్తులు తీసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగ రాజమ్మ, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ భవ్య, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో బంధు విజయవంతం



**అక్టోబర్ 13 మేజర్ న్యూస్ , తొగుట:**

జిల్లాలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చెయ్యాలని సోమవారం తొగుట లో బంద్ నిర్వహించారు.ప్రజలు, వ్యాపార వర్గాలు, విద్యార్థులు, సామాజిక సంస్థలు బంద్‌కు సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా బీసీ నేత బొడ్డు నర్సింలు యాదవ్ మాట్లాడుతూ. బీసీ వర్గాల గణాంకాల ఆధారంగా రిజర్వేషన్లు అమలు చేయాలని బీసీ కమిషన్ సిఫారసులు వెంటనే అమల్లోకి తీసుకొచ్చి రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో సమాన అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. బంద్ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు శాంతి భద్రతలు కట్టుదిట్టం చేశారు. బీసీ జేఏసీ నాయకులు శాంతియుతంగా బంద్ నిర్వహించినందుకు ప్రజలకు, వ్యాపార వర్గాలకు మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. బంద్ అనంతరం తొగుట మండల కేంద్రంలో బీసీ నాయకులు, కార్యకర్తలు సమావేశమై రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని బీసీ నాయకులు నిర్ణయించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాత్కుల వెంకటేశం,సుత్తారి రమేష్, సిరినేని గోవర్ధన్,నందారం నరేందర్ గౌడ్,కంకణాల నర్సింలు,దోమల కొమురయ్య, కురుమ యాదగిరి,కడారి నరేందర్,రడం భాస్కర్. ప్రసాద్,బొడ్డు తిరుపతి చిప్ప నర్సింలు,సిలివేరీ శ్రీనివాస్ గౌడ్,కల్లెపు భానుచందర్, ఆత్మకూరి రాజు ముచ్చర్ల ఆంజనేయులు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుని గా అవకాశం కల్పించాలి

**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్......**

కాంగ్రెస్ పార్టీ కోసం గత 35 సంవత్సరాల నుండి ప్రజలకు అందుబాటులో ఉంటూ కష్ట కాలంలో కూడా పార్టీని వదలకుండా కార్యకర్తలను కలుపుకొని పార్టీ అభివృద్ధి కోసం పాటు పడినట్లు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అన్నెబోయిన అశోక్ గౌడ్ సోమవారం రోజున జిల్లా కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ అన్నారు. 1989 లో ఎన్ ఎస్ యూ ఐ గ్రామ అధ్యక్షునిగా, ఎన్ ఎస్ యూ ఐ.మిరుదొడ్డి మండల అధ్యక్షునిగా,మెదక్ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా,మెదక్ జిల్లా ఎన్నికల అబ్జర్వర్ గా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా, మిరుదొడ్డి మండల పార్టి అధ్యక్షునిగా,దుబ్బాక నియోజక వర్గ ఆమ్ ఆద్మి సిపాయి కోఆర్డ్ నేటర్ గా పని చేసి పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేసినట్లు చెప్పారు.జిల్లా అధ్యక్ష పదవి అవకాశం ఇస్తే కాంగ్రెస్ పార్టీ కోసం పాటుపడుతానని అన్నారు. కార్యకర్తలను సమన్వయం చేస్తూ గతములో ఎన్నో పార్టీ పదవులు చేసిన అనుభవం ఉందన్నారు.హన్ మాన్ శాల వ్యవస్థాపక అధ్యక్షునిగా,చైతన్య యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షునిగా,గ్రామ అభివృద్ధి కమిటి వ్యవస్థాపక అధ్యక్షునిగా,మిరుదొడ్డి మండల గౌడ సంఘం అధ్యక్షులుగా,స్వచ్ఛందముగా ఎన్నో సేవలు ప్రజలకు చేయడం చేయడము జరిగిందన్నారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టి అధ్యక్షునిగా అవకాశము ఇవ్వాలని అధిష్టానానికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేశారు.



# ఉద్యోగుల జేఏసీ సన్నాహాక సమావేశం.....



**సిద్ధిపేట ప్రతినిధి/ కొమురవెల్లి, మేజర్ న్యూస్.......**

రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ చైర్మన్ , టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రధాన దేవాలయాలు అయిన యాదగిరిగుట్ట వేములవాడ భద్రాచలం కొండగట్టు కొమురవెల్లి బాసర ఆలయాల్లో పనిచేసే ఉద్యోగుల నూతన జేఏసీ ఏర్పాటు కొరకు కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి సన్నిధిలో సోమవారం రోజున సమావేశం ఏర్పాటు కొరకు కొమురవెల్లి ఆలయ ఉద్యోగుల సంఘం వారు సన్నహాక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన దేవాలయాల ఉద్యోగుల జె ఏ సి కో చైర్మన్ /రాష్ట్ర టీఎన్జీవో కార్యదర్శి ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ లతో పాటుగా దేవాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పడిగన్న గారి ఆంజనేయులు ,ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్ ,పర్యవేక్షకులు సిరిగిరి శ్రీరాములు ,ఆలయ ప్రధాన అర్చకులు మల్లికార్జున్, జూనియర్ అసిస్టెంట్లు మధుకర్ ,లక్ష్మీరాజం నరసింహులు ప్లంబర్ విజయకుమార్ మధుసూదన్ శర్మ అర్చకులు భాస్కర్ ,చిన్న మల్లికార్జున్ ,రవి ,వినయ్ కుమార్ మరియు ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నేడు ప్రత్యేక డ్రైడే

## జిల్లా కలెక్టర్..



**సిద్ధిపేట ప్రతినిధి, మేజర్ న్యూస్....,**

దోమలు వృద్ధి చెందకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో నేడు ప్రత్యేక డ్రైడే నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హైమావతి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్లో జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాల ప్రభావంతో దోమలు అధికంగా వృద్ధిచెంది విద్యార్థులపై ప్రభావం చూపకుండా అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలలో పంచాయతీ మరియు మున్సిపల్, వైద్యానికి శాఖ సహకారంతో ఈ రోజు డ్రైడే నిర్వహించి నిలవనీటిని పారబోసి, ఫాగింగ్ చేయాలని అన్నారు. జిల్లాలోని చాలా పాఠశాలల్లో మధ్యాహ్నం భోజనంలో సాంబారుకు బదులు పచ్చిపులుసు పెడుతున్నారని, కచ్చితంగా మెనూ ప్రకారం ఆహారం అందించాలని ఆదేశించారు. వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలు కోతకు వచ్చాయని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను సమకూర్చి కొనుగోలు సరిగా జరిగేలా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పంటల వారీగా ఫార్మర్స్ రిజిస్ట్రేషన్ కూడా త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టిఐ వారోత్సవాల నిర్వహించాలని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ వేగం పెంచాలని, నిర్మాణాలు పూర్తయిన సబ్ సెంటర్లు, పీహెచ్సీల ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు గరీమా అగ్రవాల్, అబ్దుల్ హమీద్, డిఆర్ఓ నాగరాజమ్మ, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు ప్రారంభించండి

**పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.**
**టెండర్ ప్రక్రియలను వేగవంతం చేయండి**
**ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్, గిరిజన సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్ష.**





**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి.**

ఇటీవల వర్షాలకు దెబ్బతిన్న రోడ్ల మరమ్మతులకు తక్షణ చర్యలు చేపట్టాలని, జిల్లాలో రోడ్డు రవాణా సౌకర్యాలు లేని గిరిజన తండాలకు వెంటనే రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని ప్రధాన రోడ్లతో ఆ గిరిజన తండాలు అనుసంధానమయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య ,ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్,ఆర్ అండ్ బి, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న రహదారులు, కల్వర్టులు, మట్టి రోడ్లను త్వరితగతిన మరమ్మతు చేసి, రవాణా సౌకర్యాలకు ఇబ్బందులు కలుగ కుండా పునరుద్ధరించాలని కలెక్టర్ సూచించారు. ఎస్టీ%-%ఎస్డిఎఫ్ నిధులు సమర్థవంతంగా వినియోగించి, రహదారి కనెక్టివిటీ కల్పించాలని అన్నారు . గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పంచాయతీరాజ్ విభాగం నుండి మంజూరైన రహదారుల పనులకు టెండర్ ప్రక్రియలను వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఆదేశించారు. పాడైపోయిన రోడ్లు ,కల్వర్ట్స్ లకు ఉపాధి హామీ పథకం కింద ప్రతిపాదనలు తీసుకుని తక్షణమే పనులు ప్రారంభించాలని సూచించారు.గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న రహదారి నిర్మాణ పనులను కూడా సమీక్షించారు.గిరిజన తండాలకు రహదారి కనెక్టివిటీ, అన్ని ప్రధాన తండాలలో రహదారులు అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ఇప్పటివరకు పూర్తయిన పనులు, కొనసాగుతున్న రోడ్ పనులపై వివరాలను అధికారులు సమర్పించారు.ఈ సమీక్షలో పంచాయతీరాజ్ సూపరింటెండింగ్ ఇంజనీర్, ఆర్ అండ్ బి డివిజనల్ ఇంజనీర్, గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ విభాగాధిపతులు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు పాల్గొన్నారు.

## కంది గ్రామ పంచాయతీ కారోబార్ అక్రమాలపై విచారణ చేయాలి

### రాజీనామా పత్రము వెంటనే ఆమోదింప చేయాలి..

**కంది, అక్టోబర్ 13: మేజర్ న్యూస్...**

కంది గ్రామ పంచాయతీ కారోబార్ మల్లేశం అనేక అక్రమ పర్మిషన్లు ఇచ్చి, భారీ స్థాయిలో అవినీతికి పాల్పడినట్లు స్థానికులు ఆరోపించారు. ఈ మేరకు సంబంధిత అధికారులకు ఫిర్యాదు సమర్పించినట్లు గ్రామ ప్రజలు వెల్లడించారు.వారి వివరాల ప్రకారం, గత ఇరువై సంవత్సరాలుగా మల్లేశం పంచాయతీ బిల్ కలెక్టన్ పనిచేస్తూ, గ్రామ పరిధిలో ఇండ్లకు పాత డేట్ లలో అక్రమ పర్మిషన్లు ఇచ్చినట్లు తెలిసింది. అనధికార వెంచర్లు, అక్రమ లేఅవుట్లకు అనుమతులు ఇచ్చి, కోట్ల రూపాయల ఆస్తి కూడబెట్టినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.గతంలో కూడా ఈయనపై విచారణలు జరిగి, కొంతమంది ఇంజనీరింగ్ అధికారుల గతంలో పనిచేసిన (%జూ%) పై సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు సమాచారం. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి రాజీనామా సమర్పించి, తిరిగి విధుల్లో కొనసాగుతున్న మల్లేశం ఇటీవల మళ్లీ రాజీనామా పత్రం సమర్పించినట్లు ఫిర్యాదుదారులు పేర్కొన్నారు.గ్రామ ప్రజలు ఈ రాజీనామా పత్రాన్ని వెంటనే ఆమోదించి, మల్లేశం అక్రమాలపై సమగ్ర విచారణ జరపాలని జిల్లా అధికారులను కోరుతున్నారు.

## నిర్మాణ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి

**జిన్నారం మేజర్ న్యూస్:**



బొల్లారం మున్సిపల్ పరిధిలో మున్సిపల్ చట్టం 2019 ప్రకారం అనుమతులు లేకుండా భవన నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ కిషన్ సోమవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. భవన నిర్మాణ అనుమతులు లేదా మంజూరైన ప్లాన్కు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరు నిర్మాణ అనుమతులకు తప్పనిసరిగా మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. ఒకవేళ నిర్మాణాలు చేస్తున్న వ్యక్తులు తక్షణమే మున్సిపల్ కార్యాలయంలో వివరాలు సమర్పించాలన్నారు. మధ్యవర్తులు , దళారులు ఎవరైనా వ్యక్తులను ఆశ్రయించవద్దని సూచించారు. అనుమతులు నేరుగా మున్సిపల్ కార్యాలయం లేదా ఆన్లైన్లో పొందవచ్చు అన్నారు. ఫిర్యాదులు సమాచారం కోసం కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. నిబంధనల ఉల్లంఘన జరిగినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ హెచ్చరించారు.

## డంపింగ్ యార్డ్ కంపుతో ఆరోగ్యాలు అతలాకుతలం



### ఫిర్యాదులు చేసిన పట్టించుకోని మున్సిపల్ యంత్రాంగం

**జిన్నారం మేజర్ న్యూస్:**

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ డంపింగ్ యార్డ్ తో ప్రజా జీవితం దుర్భరంగా మారుతుందని స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త డంపింగ్ చేస్తుండడంతో దోమలు, పందులు సంచరిస్తూ సమస్యలతో పోరాటం చేయవలసి వస్తోందని వాపోతున్నారు. ఇప్పటికే వెలువడుతున్న దుర్గంధమైన వాసనలతో ముక్కు పుటలు అదురుతున్నాయని శ్వాసకోశ వాదులతో జనాలు ఆసుపత్రుల పాలవుతున్నారని ఆవేదన చెందుతున్నారు. డంపు యార్డ్ తరలించాలని ఫిర్యాదులు చేసిన అధికారులు పెడచెవిన పెడుతున్నారని అక్కడికి ఇక్కడికి తరలిస్తామంటూ కాలయాపన చేస్తున్నారని తీవ్రంగా మండిపడుతున్నారు. చిన్నపిల్లలు, మహిళలు, వృద్ధులు అనారోగ్య సమస్యలతో తల్లడిల్లుతున్నారని అయినా అధికారుల్లో చలనం మాత్రం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం డంపింగ్ యార్డ్ సమస్యను పరిష్కరించి సామాన్య ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు

### అదనపు కలెక్టర్ మాధురి

**సంగారెడ్డి మెజార్ న్యూస్ ప్రతినిధి...**

.రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు అదనపు కలెక్టర్ మాధురి (రెవిన్యూ) తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాట్ల గురించి సోమవారం హైదరాబాదు నుంచి కన్స్యూమర్ అఫైర్స్ సివిల్ సప్లై డిపార్ట్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ స్టీఫెన్ రవీంద్ర అన్ని జిల్లాల అదనపు కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. సంగారెడ్డి జిల్లాలో ఐకెపి తరపున101, పిఎసిఎస్ కు సంబంధించి 88, డి సి ఎం ఎస్ తరపున 26 , ఎఫ్ పి ఓ 01,మొత్తం 216 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఖరీఫ్ సీజన్లో జిల్లాలో 195 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందని, అందులో సన్న రకం 20 వేల మెట్రిక్ టన్నులు అంచనా వేస్తున్నట్లు తెలిపారు. ఇందుకు అవసరమైన గన్ని సంచులు, తూకాలు, తేమ నిర్ధారణ యంత్రాలు, తదితర కొరత లేకుండా చూస్తామన్నారు. గతేడాది ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వచ్చిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఈ సీజన్లో తగు ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నియోజకవర్గ, మండల, పిపిసి స్థాయిలోనూ సూపర్వైజర్స్ టీమ్స్ ఏర్పాటు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. వీడియో కాన్ఫరెన్స్లో డి ఎమ్ సివిల్ సప్లై అధికారి అంబదాస్ రాజేశ్వర్ , జిల్లా పౌరసరఫరాల అధికారి బాల సరోజ , జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్, జిల్లా సహకార శాఖ అధికారి కిరణ్ కుమార్, పి డి డిఆర్డిఏ జ్యోతి, తూనికలు కొలతల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.